

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 27 జూన్ 2024 పేజీలు : 04


# జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్
- నగరంలో మొక్కల పెంపకాన్ని విజయవంతం చేయాలి
- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు , ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 26 ప్రభాతవార్త**

జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం నగరంలోని జూనియర్ కళాశాలలో చెట్లు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలలో 100 కిలోమీటర్ల దూరంలో లక్ష మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మొక్కల పెంపకం కార్యక్రమం ఈ రోజు నుండి మొదలు కావడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో చెట్లు, మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రతిమైదానం, వీధుల్లో మొక్కల పెంపకం జరుగుతోందన్నారు. మొక్కల పెంపకం చేపట్టడంతోపాటు ఈ ఏడాది విశేషంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా దత్తత ఇవ్వడం జరుగుతోందన్నారు. మొక్కలునాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞతీసుకోవడం జరుగుతుందన్నారు. నగరంలో నాటిన చెట్లను సంరక్షించేందుకు వార్డుల వారిగే బాధ్యతగల అధికారులను నియమించాలన్నారు. జూనియర్ కళాశాల ఆవరణ మొత్తం మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. అనంతరం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో మొక్కల పెంపకాన్ని విజయవంతం చేయాలన్నారు. నగర ప్రజలంతా బాధ్యత తీసుకుని చెట్ల పెంపకం చేపట్టాలని సూచించారు. ఇంతకుముందు ఎన్నోచెట్లను కొట్టివేయడం జరిగిందని వాటిని తిరిగి పెంచేందుకు నగర ప్రజలు ముందుకు రావాలని, విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఆవరణలో టెబుబియా రోజియా, స్పెథోడియా కాంప్యాన్యు లేటా చెట్లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నాటారు. చెట్లను వాటి వాటిని ప్రిన్సిపాల్, లెక్చరర్లకు దత్తత ఇస్తూ సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా హరిత అనంత కోసం మనమందరం కలిసి పాటుపడదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అడిషనల్ కమీషనర్ శ్రీహరిబాబు, హార్టికల్చర్ ఎడి లక్ష్మీప్రసన్న, డివిఈఒ వెంకటరమణనాయక్, ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, లెక్చరర్లు నారాయణరెడ్డి, అక్బర్, లోకేష్, మధుసూదన్‌రెడ్డి, నగేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుంటున్నాం

- అర్బన్ ఎమ్మెల్యే దుగ్గపాటి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు - హెచ్చెల్సీ స్థలాన్ని కబ్జా చేసి కార్యాలయం కడుతున్నారు
- దీనికి ఏ ఒక్క అనుమతి కూడా లే దు.. పైగా చెట్లు, క్వార్టర్స్ కూల్చి వేశారు - జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలసి కార్యాలయం పరిశీలన



వైసీపీ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు

**అనంతపురం అర్బన్, జూన్ 26 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని ప్రభుత్వం స్థాఈనం చేసుకుని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం నగరంలోని హెచ్ఎల్సి కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఇతర ముఖ్య నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. కార్యాలయంకి ఎలాంటి అనుమతులు ఉన్నాయి..? ఎంత విస్తీర్ణంలో కడుతున్నారు.. తదితర అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. రాజ్ మహాల్‌ను తలపించే విధంగా ప్రజా సొమ్ముతో వైసీపీ కార్యాలయాలు కట్టారని విమర్శించారు. హెచ్ఎల్సి కార్యాలయ స్థలాన్ని కబ్జా చేసి.. ఇక్కడ క్వార్టర్స్, చెట్లు కూల్చి వేసి ప్రజల సొమ్ముతో అక్రమంగా పార్టీ కార్యాలయం నిర్మిస్తున్నారన్నారు. దీనికి మున్సిపల్, అహుడా అనుమతులు కూడా తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో సుమారు 2వేల కోట్లు విలువ చేసే కార్యాలయాలు నిర్మించుకుంటున్నారని ఆరోపించారు. ఇవన్నీ కబ్జాలు చేసిన స్థలాల్లో నిర్మిస్తున్నారని, అంతే కాకుండా ఎలాంటి అనుమతులు తీసుకోలేదన్నారు. అందుకే దీనిని త్వరలోనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. అనంతపురంలో రాంకీ సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయం నిర్మిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అసలు రెండేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా.. మున్సిపల్ అధికారులు కానీ, హెచ్ఎల్సీ అధికారులు కానీ, అహుడా వారు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అక్రమ కట్టడాల కథ వెలుగులోకి వచ్చాయన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో వైసీపీ కార్యాలయాల్ని స్వాధీనం చేసుకుని, వాటిని ప్రభుత్వ కార్యాలయాలుగా మారుస్తామన్నారు.

**మా కార్యాలయాలకు అన్ని అనుమతులు ఉన్నాయి.. వెంకట శివుడు యాదవ్**

అధికారం ఉ ంటే ఏదైనా చేయవచ్చనే ఉద్దేశ్యంతో వైసీపీ పాలన సాగిందని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఈ పార్టీ కార్యాలయాలేనన్నారు. మొత్తం అన్ని జిల్లాల్లో ఇలాంటి అక్రమ కట్టడాలున్నాయన్నారు యదేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. గతంలో మేము మంగళగిరిలో కార్యాలయం నిర్మించుకుంటే. ఆళ్ల రామకృష్ణా ద్వారా కోర్టులకు వెళ్లామరన్నారు. కానీ మేము చేపట్టిన ప్రతి నిర్మాణం సరైందేనని కోర్టులు కూడా చెప్పాయన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ప్రజల సొమ్ము దోచేసి కార్యాలయాన్ని నిర్మిస్తున్నారన్నారు. అందుకే త్వరలో వీటిని స్వాధీనం చేసుకుని, ప్రజా అవసరాల కోసం వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, ఆదినారాయణ, దేవళ్ల మురళీ, రాయల్‌మురళీ, క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, మాజీ కార్పోరేటర్లు సరిపూటి రమణ, వడ్డే భవాని, రంగాచారి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మినరసింహా, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, తెలుగుదేశ ంపార్టీ నాయకులు టైలర్ శీనా, కృష్ణం రఘు, పూల బాషా, కడియాల కొండన్న, మైనార్టీ నాయకులు మున్వర్ బాషా, సైపుద్దీన్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్, ఓంకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వెంకట శివుడు యాదవ్

# వాలంటరీ వ్యవస్థ భవిష్యత్తు అగమ్యగోచరమేనా..?

- ఎన్డీఏ ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందోనని వాలంటరీల్లో అంతర్మధనం
- రాజీనామాలు సమర్పించిన వాలంటరీల పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారిన వైనం



ఏప్రిల్ 22న ఎంపిడిఓ శ్రీనివాసరావుకు రాజీనామా పత్రాలను సమరిస్తున్న పాళ్యం వాలంటరీలు (ఫైల్‌ఫోటో).

**పామిడి, జూన్ 26 ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ కీలకంగా మారగా అన్నీతామై ఒక వెలుగు వెలిగిన వాలంటరీల భవిష్యత్తు నేడు అగమ్యగోచరంగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత నెల 13న సార్వత్రిక ఎన్నికలు జరగటం జూన్ 4న వచ్చిన ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయంసాధించి నారా చంద్రబాబు నాయుడు సారాద్యంలో ఎన్డీఏకూటమి ప్రభుత్వం ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఈక్రమంలో గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటరీ వ్యవస్థను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగిస్తుందా.. లేక పంచాయతీ వ్యస్థను బలోపేతం చేస్తూ అందులో వాలంటరీ వ్యవస్థను వీలీనం చేస్తుందా.. అన్నది అంతుపట్టని విధంగా తయారైంది. ఎన్డీఏ ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థపై తమ విధానం ఏమిటని అధికారికంగా ప్రకటించలేదు కానీ ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా స్పందిస్తుండటం ఇటీవల తనను కలిసిన రాజీనామాలు చేసిన వాలంటరీలతో ముందు మీరు మీ మీ పోలీస్‌స్టేషన్లలో మీపై వత్తిడి తీసుకొచ్చి రాజీనామాలు చేయించిన వారిపై ఫిర్యాదులు ఇవ్వండి అప్పుడు ఆలోచిద్దామని ఓ మంత్రి వాఖ్యానించటం అసలు వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తారా.. మంగళం పాడుతారా.. అది దేనిక సంకేతమో అన్నది చర్చానీయాంశంగా మారగా వాలంటరీల్లో అంతర్మధనం మొదలైంది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తూ అన్నీతామై వ్యవహరించి ఒకానొక సందర్భంలో అధికారపార్టీ శ్రేణులకు తలలో నాలుకలా మారిపోయిన వాలంటరీలు పెన్షన్ల పంపిణీలో లబ్ధిదారుల వద్ద చేతివాటాన్ని ప్రదర్శించారన్న అపవాదును మూటకట్టుకున్నారు. అసలు సార్వత్రిక ఎన్నికల సమయంలో రాజీనామాలను సమర్పించిన వాలంటరీల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. పామిడి మండలంలో 18 సచివాలయాలు ఉండగా ఆయా సచివాలయాల్లో 274 మంది వాలంటరీలు విధులు నిర్వహిస్తున్నారు. ఎలాగూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే మరోసారి అధికారంలోకి వస్తుందని తద్వార మిమ్మల్ని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని వైసీపీ నాయకగణం ఎక్కడికక్కడ వాలంటరీలతో రాజీనామాలు చేయించి వారిని ఎన్నికల్లో పార్టీ విధులకు వినియోగించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈనేపద్యంలో కండ్లపల్లిలో 6, రామరాజుపల్లిలో 5, పి.కొండాపురం 10, పామిడి మదీనా ఏరియా 1, పాళ్యం 8, ఖాధర్‌పేట 4, వంకరాజుకాల్వ 5, దేవరపల్లి 5, ఎద్దులపల్లి 10, పామిడి అంబేద్కర్ కాలనీ 1, జి.కొట్టాల 4, రామగిరి 5, గజరాంపల్లి 1 ఒకరు చొప్పున మొత్తం 65 మంది వాలంటరీలు రాజీనామాలను సమర్పించినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఐదేళ్ల పాటు ప్రభుత్వానికి ప్రజలకు సందానకర్తలుగా వ్యవహరించిన మాకు ఎలాంటి దోకా లేదంటూ వాలంటరీలు గత ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ తమ రాజీనామాలు సమర్పించగా వారి భవిష్యత్తు ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థపై అనుసరించే విధానం, ప్రకటించే విధివిధానాలపై ఆధారపడి ఉంటున్నదని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం.

# ప్రజాతీర్పుకు పట్టాభిషేక విజయోత్సవ భారీ ర్యాలీ

- పసుపు పచ్చలతో జనాల సముద్రమైన మడకశిర - ఎంఎస్.రాజు విజయంతో పెద్ద ఎత్తున సంబరాలు




భారీ ర్యాలీలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ మాజీ జడ్జిటీసి, వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తేదేపా నాయకులు

**మడకశిర జూన్ 26 ప్రభాతవార్త;**

పట్టణంలో బుధవారం పండుగ వాతావరణం కనిపించింది. మడకశిర నియోజకవర్గంలో ఎంఎస్.రాజు గెలిచి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం అన ంతరం తొలిసారి మడకశిరకు వచ్చిన నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తేదేపా బిజెపి జనసేన నాయకులు దండలు వేసి పూలబొకేలు అందించి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని ఆర్.అనంతపురంలో ఘన స్వాగతం అనంతరం పట్టణంలోని వాల్మీకి, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలను జరిపించారు. మడకశిర పట్టణమంతా అరటి మామిడి పచ్చ తోరణాలతో పసుపు జెండాలతో పట్టణమంతా ఎక్కడ చూసిన పసుపు పచ్చగా మారిపోయింది. దారి పొడవునా అభిమానుల కేరింతలతో ఈలలతో చప్పట్లతో జై టిడిపి, జై జిటిఎస్. జై రాజన్న అంటూ హోరెత్తిన నినాదాలతో పట్టణమంతా మార్మోగిపోయింది. బిజెపి నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మధుగిరి సర్కిల్‌లో ఎమ్మెల్యే ఎంఎస్. రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి, మాజీ జడ్సిటీసి డాక్టర్ శ్రీనివాసమూర్తిలకు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి, మాజీ జడ్సిటీసి డాక్టర్ శ్రీనివానమూర్తిలు ప్రజలందరిని ఎంతో ఆప్యాయ ంగా పలకరిస్తూ సందడి వాతావరణంలో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ తరపున ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే

# కారుణ్య నియామకాల ద్వారా జిల్లాలో 79 మందికి ఉద్యోగాలు

- జిల్లాకు కొత్తగా 31 బస్సులు, మరో 70 బస్సుల కోసం ప్రతిపాదనలు
- అన్ని ప్యారామీటర్లలో లక్ష్యాలను అధిగమించినందుకు జిల్లాకు క్యాష్ అవార్డు
- ఉరవకొండ ఆర్టీసీ డిపో తనిఖీలో సంస్థ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని




ఉరవకొండ ఆర్టీసీ డిపోలోని గ్యారేజీలో మరమ్మతులకు గురై బస్సును పరిశీలిస్తున్న రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని, విలేఖరులతో మాట్లాడుతున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని

**ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త**

ఆర్టీసీలో పనిచేస్తూ మృతి చెందిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబాలకు చెందిన వారిని కారుణ్య నియామకాల ద్వారా ఇప్పటివరకు 79 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు. బుధవారం ఆయన ఉరవకొండ ఆర్టీసీ డిపోను తనిఖీ చేసి గ్యారేజీ, వివిధ విభాగాలను పరిశీలించి డీయం, సిబ్బందికు పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు. 01-01-2020కు ముందు చనిపోయిన ఉద్యోగుల స్థానంలో 51 మందికి ఆర్టీసీలో మరో 9 మందికి ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 01-01-20 తరువాత చనిపోయిన ఉద్యోగుల స్థానంలో 17 మందిని ఆర్టీసీలో, 12 మందిని ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 11 ఆర్టీసీ, 20 హైయర్ కొత్త బస్సులు వచ్చాయని అందులో ఉరవకొండ డిపోకు 2 ఆర్టీసీ, 3 హైయర్ బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు. మరో 40 ఆర్టీసీ, 30 హైయర్ బస్సుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని వచ్చే ఏడాది మార్చి నాటికి అవి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్న ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని ప్రమాదాల నివారణ, కేఎంపీఎల్ పెంపుపై ఈనెల 25వ తేదీ నుండి జిల్లా కేంద్రంలో విజయవాడ నుండి డ్రైవింగ్ ఎక్స్‌పర్ట్ హనీఫ్‌ను రప్పించి 240 మంది డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్నామని ఈ శిక్షణా కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగుతుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అన్ని ప్యారామీటర్లలో లక్ష్యాలను అధిగమించి (కేఎంపీఎల్, బ్రేక్‌డౌన్ రేట్, మెకానిక్ మిగతా 4 లో...

# సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టండి - జిల్లా ఎస్‌పి



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి గౌతమిశాలి

**పుట్లూరు, జూన్ 26 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్‌పి గౌతమిశాలి పేర్కొన్నారు. బుధవారం పుట్లూరు పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్‌పి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించారు. పోలీసుస్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక గ్రామాల్లోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామాల్లో అశాంతి, అలజడులు, సమస్యలకు కారణమయ్యే వారిపై నిరంతర నిఘా వేయాలన్నారు. గట్టిగా పనిచేయాలన్నారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతి రికార్డును సమీక్షించారు. కేసులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇసుక, మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, గంజాయి, నాటుసారా తయారీ, అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పనిచేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకరావాలని ఎస్‌పి సూచించారు. ఎస్‌పి వెంట సిఐ సుబ్రమణ్యం, సిబ్బంది వున్నారు.

# మంత్రి సవితను కలిసిన మాజీ మంత్రి పరిటాల సునీత



మంత్రి సవితకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న పరిటాల సున్నీత

**అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త బ్యూరో**

బిసి సంక్షేమ, జౌళి, చేనేత శాఖ మంత్రి కురుబ సవితను, మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. ఆమెకు మంత్రి పదవి వచ్చిన నేపథ్యంలో పెనుకొండకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. పరిటాల సునీతకు మంత్రి సవిత ఎంతో గౌరవంగా స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఇరువురు నేతలు పలు అంశాలపై కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. బిసిలకు న్యాయం జరిగేది ఒక్క తెలుగుదేశం పార్టీతోనేనని, సవితకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఇది మరోసారి నిరూపితమైందన్నారు. మహిళలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. సవిత రాజకీయాల్లోకి ఎంతో కష్టపడి పైకొచ్చారని, ఆమెకు సముచితమైన స్థానం దక్కిందన్నారు. కచ్చితంగా ఆమె బిసిలకు చేనేతలకు న్యాయం చేసే విధంగా పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.


వార్త జాతీయ దినపత్రికకు

**రిపోర్టర్స్ కావలెను**

అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.

రాప్తాడు, పెద్దపప్పూరు, వజ్రకరూరు, బొమ్మనహాళ్, గుంతకల్ టౌన్, గార్లదిన్నె, నార్పల, సోమందేపల్లి, పెనుకొండ మరియు పరిగి.

: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు

ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 27-06-2024న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు

వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.

: బ్యూరో : 9848997171
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

02ATP27_02ATP27.qxd 26-06-2024 PM 10:39 Page 1



# మత్తుతో భవిష్యత్తు చిత్తు చేసుకోవద్దు



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

**హిందూపురం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త**

యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దని జిల్లా ఎస్పి మాధవరెడ్డి సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్బంగా బుధవారం హిందూపురం పట్టణంలో పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ఎస్పి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో జిల్లా ఎస్పి మాధవరెడ్డి మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాదకద్రవ్యాలకు అలవాటు పడి తప్పుటడుగులు వేయొద్దన్నారు. అదేవిధంగా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, కూలీలు వీటిని అలవాటు పడి కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయని తల్లిదండ్రులు కలలు కన్న విధంగా మీరు ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ వాడడం వల్ల మెదడుతో పాటు ఆలోచించే శక్తిని కోల్పోవడమే కాక సామాజిక, మానసిక శారీరక అనారోగ్యాలు ఏర్పడతాయని మాదకద్రవ్యాలకు అలవాటు పడి హత్యలకు సైతం పాల్పడుతున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువతే ప్రధానమన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన విద్యార్థులపై ఎలాంటి కేసులు పెట్టమని కేవలం కౌన్సిలింగ్‌లు మాత్రమే ఇస్తామన్నారు. మాదకద్రవ్యాలు విక్రయించే వారిపై కేసును నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం విద్యార్థుల చేత ఎస్పి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పి నాగభూషణం, సెబ్ ఏఈఎస్ సుబ్రమణ్యం, పెనుకొండ డిఎస్‌పి బాజీఖాన్‌సైదా, సిఐలు శ్రీనివాసులు, రియాజ్‌అహ్మద్, శ్రీనివాసులు, ఎస్ఐలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ చికిత్సకు ఆర్థికసాయం

**హిందూపురం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త**



చికిత్స పొందుతున్న షాజియా

హిందూపురం పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 30వవార్డుకు చెందిన షాజియా అనారోగ్యంతో కర్నూల్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌సి, తెలుగుదేశంపార్టీ నాయకులు ఇక్బాల్ మహిళ వైద్యఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.

# వైసిపి నాయకుడిపై పోలీసులకు ఫిర్యాదు

**హిందూపురం , జూన్ 26 ప్రభాతవార్త**




పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న విలేకరి

హిందూపురం పట్టణానికి చెందిన ఓ వైసిపి నాయకునిపై ఓ విలేకరి బుధవారం హిందూపురం ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పరిగి మండలానికి చెందిన ఒక భూమి విషయంలో బాధితుని పక్షాన విలేకరి నిలిచినందుకు వైసిపి నాయకుడు నాపై నేను పనిచేస్తున్న సంస్థపై సామాజిక మాద్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నాడని విలేకరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# పదవీవిరమణ పొందిన ప్రిన్సిపాల్‌కు ఘనసన్మానం



పదవీవిరమణ పొందిన ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, జూన్ 26 ప్రభాతవార్త**

మండలంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న శంభోపాల్‌రెడ్డి బుధవారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్బంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ జైసింహనాయుడు, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ సోమశేఖర్‌లు ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను వారు కొనియాడారు. అదేవిధంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డి కూడా పదవీవిరమణ పొందారు.

# స్టోర్ డీలర్లతో తహసీల్దార్ సమావేశం....

**రాయదుర్గం రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:**

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చిట్టిబాబు బుధవారం స్టోర్ డీలర్లు మరియు ఎండియూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీ సజావుగా జరిగేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సరియైన తూకంతో పంపిణీ చేయాలని, కార్డు దారులు అందరికి పంపిణీ చేయాలని తెలిపారు. డీలర్లు అందరూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సరియైన గదిలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని స్టోర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ చిట్టిబాబు

# నేను బడికి పోదాం కార్యక్రమం ప్రారంభం



గౌరిగానిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 26 ప్రభాతవార్త**

నేను బడికి పోదాం కార్యక్రమాన్ని లేపాక్షి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మండలంలోని గౌరిగానిపల్లి ప్రాథమిక పాఠశాలను తహశీల్దార్ బాలనరసింహులు, ఎంఇఒ నాగరాజు, ఎంఇఒ-2 కుళ్లాయప్పలు సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ఎవరూ పాఠశాల బయట వుండరాదని ఉపాధ్యాయులకు సూచించారు. ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ పాఠశాలలోనే వుండాలని సూచించారు. అదేవిధంగా ఆయా పాఠశాలల పరిధిలో ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్యపరిచి ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా చూడాలన్నారు. ఈ సందర్బంగా మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. మరింత నాణ్యతగా భోజనాన్ని విద్యార్థులకు అందించాల్సిన అవసరం వుందని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే కిట్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విరేచనాలవల్ల కలిగే ప్రాణనష్టాన్ని నివారిద్దాం డాక్టర్ రాజేష్‌కుమార్




కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్‌కుమార్

**బ్రహ్మసముద్రం జూన్ 26 ప్రభాతవార్త,**

విరేచనాలవలన ప్రాణనష్టం సంభవించకుండా నివారించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైవుందని డాక్టర్ రాజేష్‌కుమార్ అన్నారు. మండంలోని స్త్రీశక్తి భవన్‌లో బుధవారం ఎంపిడీఓ దాసానాయక్, తహశీల్దార్ ఈశ్వరయ్య, డాక్టర్ రాజేష్‌కుమార్ మండంలోని అశావర్కర్‌లు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఏయన్‌యంలతో డయేరియా మాసోత్సవాలలో భాగంగా కార్యక్రమంను గ్రామస్థాయిలో విరేచనాలను అరికట్టాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అంగన్‌వాడి సూపర్‌వైజర్‌లు కాసీంబి, రామాంజినమ్మ అంగన్‌వాడి కార్యకర్తలతో సెక్టార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

# గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన సౌభాగ్యలక్ష్మీ



నూతన ప్రిన్సిపల్ సౌభాగ్యలక్ష్మీ

**బ్రహ్మసముద్రం జూన్ 26 ప్రభాతవార్త,**

మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపల్‌గా కే సౌభాగ్యలక్ష్మీ భాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపల్ గావిధులు నిర్వహిస్తున్న సత్యవతమ్మ ఇన్‌చార్జ్‌గా వున్నందున రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా బుధవారం కే సౌభాగ్యలక్ష్మీ భాధ్యతలు చేపట్టారు.

# పట్టణంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం....



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

**రాయదుర్గం రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:**

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎక్సైజ్ పోలీసు శాఖ మరియు కళాశాల జాతీయ సేవా పథక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధ వహించి, దురలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐ శ్రీనివాసులు, ఎక్సైజ్ సీఐ మురళీమోహన్, ఎస్సై శ్రీధర్‌రావులు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, దేశంలో కొంతమంది యువత అందమైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, అలా కాకుండా మంచి జీవితాన్ని గడపాలని, మత్తు పదార్థాలు సేవనం చేస్తే జీవితం ఎంత దుర్భరం అవుతుందో అవగాహన కల్పించారు. ముందుగా పట్టణంలో పెట్రోల్ బంక్ నుండి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అద్యాపకులు పద్మావతి, పరిషా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామకృష్ణ, నాగప్ప, ఎన్‌సిసి కోఆర్డీనేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేను బడికి పోతా కార్యక్రమంపై అవగాహన కల్పించిన అధికారులు

**కంబదూరు, జూన్ 26 ప్రభాతవార్త**

బడి ఈడు పిల్లలను బడిలోనే ఉండాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా కంబదూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల తహశీల్దార్ నిత్యానంద బాబు, మండల విద్యాశాఖ అధికారులు విజయ కుమారి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండలంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. గత సంవత్సరంలో పాఠశాలలకు రాని విద్యార్థులకు గుర్తించి ఈ రోజు కంబదూరు ఉన్నత పాఠశాలలో 6వ తరగతికి అడ్మిషన్ చేయించినట్లు వారు తెలియజేశారు. విద్యార్థి దశలో బడికి పోతేనే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు రామ్మోహన్, లలితమ్మ, నాగరాణి చనమలప్ప, ఎమ్మార్పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దర్జాగా ప్రభుత్వ స్థలాలు వైసీపీ నాయకుల కబ్జా...

**రాయదుర్గం, జూన్ 26 ప్రభాతవార్త:**



విలేఖర్లతో మాట్లాడుతున్న బిఎస్‌పి స్టేట్ సెక్రటరీ చిందనూరు నాగరాజు.

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను వైసీపీ నాయకులు దర్జాగా కబ్జాలు చేసుకుంటూ కోట్లు గడిస్తున్నారని బిఎస్‌పి పార్టీ స్టేట్ సెక్రటరీ చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాయదుర్గం పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న స్థలాలు మరియు ప్రభుత్వ లేఅవుట్లైన గౌడలేఅవుట్, మల్లాపురం లేవుట్, ఆంజినేయలేఅవుట్, బిటిపి లేఅవుట్‌ల్లో సంబందిత అధికారులతో కుమ్మకై గతంలోని వైసీపీ నాయకులు అధికార పార్టీ ముఖ్యనేత అండతో ఇష్టానుసారంగా రెచ్చిపోయ్యారన్నారు. కబ్జాలు చేసి ప్రయివేటు వ్యక్తులకు అమ్మి కోట్ల రూపాయలు దండుకున్నట్లు ఆయన కమీషనర్ దృష్టికి తీసుకుపోయామన్నారు. అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేసేవిధంగా చూడాలని, లేకపోతే కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో గానీ, ప్రభుత్వ లేఅవుట్లల్లో గానీ, అన్యాక్రాంతానికి గురైన స్థలాలను లిస్ట్ అవుట్ చేసి కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు చేపడుతామని కమీషనర్ ఆయనకు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు మండి జానకిరాముడు, బిఎస్పీ పార్టీ ఇన్‌చార్జ్ ఉలిగప్ప, కార్యదర్శి జి.రామాంజినేయులు, కణేకల్లు మండల అధ్యక్షులు మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వండి...

**రాయదుర్గం, జూన్ 26 ప్రభాతవార్త:**



ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందిస్తున్న వినాయక ఉత్సవ సమితి సభ్యులు...

వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత సంవత్సరం మాదిరి గానే ఈ సంవత్సరం కూడా హిందూ మహా గణపతి ఉత్సవాలను వైభవంగా సంస్కృతిక సాంప్రదాయాలు వెల్లివిరిసేలా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, ఈ ఉత్సవాలు జరుపుకోవడానికి ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణంలో నిర్వహించడానికి అనుమతిని ఇవ్వాలని హైస్కూల్ ప్రధానోపాధ్యాయునికి వినాయక ఉత్సవ సమితి సభ్యులు బుధవారం వినతిపత్రం అందించారు. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో 11రోజుల పాటు(సెప్టెంబర్ 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు)హిందూ మహా గణపతి ఉత్సవాలను నిర్వహించుకొనుటకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ సమితి సభ్యులు దేవరెడ్డిపల్లి రాజేష్, మాదుగొండె మల్లిన్లకార్జున, మద్దిలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని అమ్మాయిని జీవనాలయంలోకి చేర్పించిన ఐసిడిఎస్...



మతిస్థిమితం లేని అమ్మాయిని జీవనాలయంకు అప్పగిస్తున్న అధికారులు

**కణేకల్లు, జూన్ 26 ప్రభాతవార్త:**

గత నాలుగు రోజుల నుండి కణేకల్లు పట్టణ పురవీధుల గుండా మతిస్థిమితం లేని ఒక మహిళ నగ్నంగా తిరుగుతుండడంతో పోలీసులకు, ఐసిడిఎస్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించి తాడిపత్రి జీవనాలయం ఆశ్రమానికి బుధవారం అప్పగించారు. ఈ సందర్బంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పిడి ఆదేశాల మేరకు మతిస్థిమితం లేని అమ్మాయిని జీవనాలయంకు చేర్పించడం జరిగిందన్నారు. కణేకల్లు పట్టణానికి చెందిన ఆసిఫా బాను అను మతిస్థిమితం లేని అమ్మాయి నిరాశ్రయంగా కణేకల్లు పట్టణ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ అక్కడ ఉన్న వారందరికి అనేక ఇబ్బందులను కలుగచేస్తోందని, పరిస ప్రాంతాలలో ఉన్న వారందరూ కణేకల్లు పోలీసు స్టేషన్లో సబ్ ఇన్‌స్పెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సమస్య గురించి అక్కడ ఉన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు మరియు స్థానిక సచివాలయంలో గల జిఎంఎస్‌కెల ద్వారా సదరు ఆసిఫాబాను మతిస్థిమితం లేని ఈ అమ్మాయికి రక్త సంబంధికులు ఎవరూ లేనందున నిరాశ్రయంగా ఉన్న అమ్మాయిని మీరు ఎక్కడైనా ఆశ్రయం ఇవ్వాలని చెప్పడంతో జిల్లాలో ఉన్న తాడిపత్రి మండలంలో గల జీవనాలయం నందు ఈ అమ్మాయి క్షేమంగా ఉంటుందని తెలుసుకొని మేము మీ ఆశ్రయం కోరడం జరిగిందన్నారు. ఈ అమ్మాయి మీద దయ ఉంచి మీ జీవనాలయంలో చేర్పించుకొని వైద్యం చేయించి జీవితం ఇవ్వాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, ఎస్సై శ్రీనివాసులు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోట్ పుస్తకాలు, పెన్నులు వితరణ



పంపిణీ చేస్తున్న నోట్ పుస్తకాలు, పెన్నులు

**బెలుగుప్ప, జూన్ 26 ప్రభాతవార్త**

మండల పరిధిలో జీడిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, మండల విద్యాధికారి మల్లారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, నోట్‌ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి, ఏజిఎస్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు కీ.శే.శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థకంగా అతని భార్య ప్రమీళ రూ.8వేలు విలువ చేసే విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అందులో భాగంగా ఈ పాఠశాలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేస్తే మీకు అరెంజ్ చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సరస్వతి, బాబాఫకృద్దీన్, సంధ్య పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునిత

**గోరంట్ల జూన్ 26 ప్రభాతవార్త**



గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునిత

పట్టణంలోని గంగంపల్లి రోడ్డులో ఆంధ్ర కర్ణాటక ఇరు రాష్ట్రాల్లో పేరొందిన పంచాంగ పురోహితులు తారనాథ్ శర్మ అతని కుమారుడు మేఘనాథ్‌శర్మ ల నూతన గృహప్రవేశ వేడుకలకు ముఖ్యఅతిధిగా రాప్తాడు ఎమ్మెల్యే సునిత ముఖ్య అతిధి. గా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, నవగ్రహపూజ మొదలగు వివిధ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇరు రాష్ట్రాలనుండి ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునితమ్మతో పాటు నిమ్మల యువశేఖర్, వృశభ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన శిక్షలు,

**పుట్టపర్తి రూరల్ జూన్ 26 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ

పుట్టపర్తి డివిజన్‌లోని ఆసుపత్రులు క్లినిక్‌లు స్కానింగ్ కేంద్రాల్లో చట్ట వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన లేక గర్భవిచ్చిత్తి పాల్పడిన వైద్యులతో పాటు సహకరించిన కుటుంబ సభ్యులపై చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ హెచ్చరించారు. అంతతేకాక లింగ నిర్ధారన నిషేధిత చట్టంను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. ఆర్డీఓ కార్యలయంలో జిల్లా వైద్యఆరోగ్యశాన ఆధ్వర్యంలో లింగనిర్ధారణ చట్టం అమలుకు సంబంధించి పుట్టపర్తి డివిజన్ స్థాయి అడ్వైజరీ కమిటి సమావేశాన్ని నిర్వహించి పలు విషయాలపై సమీక్షించారు. అనంతరం ఆర్డీఓ భాగ్యరేఖ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ నేరమని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా పుట్టబోయో బిడ్డ లింగ నిర్ధారణ చేయకూడదన్నారు. చట్ట నిబంధనలు ఉల్లంఘించిన వారికి మొదటి తప్పునకు 5 సంవత్సరాలు వైద్య సేవలు నిలిపివేయబడతాయని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ప్రజలకు కూడా లింగనిర్ధారణపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలు కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యపరిస్థితి గురించి ప్రత్యేక మరియు వైద్య చర్యలు తీసుకోవాలని కడుపులో ఉన్న లింగనిర్ధారణ చేయడం నేరమని తెలిపారు. ఎక్కడైనా లింగనిర్ధారణ రుజువైనట్లయితే తగిన జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా సునీల్‌కుమార్, హెల్త్ ఆఫిసర్ వీరమ్మ, దిశ సిఐ విజయలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటి తదితరు సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు

## -జిల్లా ఎస్‌పి గౌతమిశాలి



పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి గౌతమిశాలి

**యల్లనూరు, జూన్ 26 ప్రభాతవార్త**

చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని అనంతపురం జిల్లా ఎస్పి గౌతమిశాలి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను ఎస్పి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాలపై అప్రమత్తంగా వుండాలని ఏవైనా సమస్యలు వుంటే గ్రామాల్లో ముందే వెళ్లి సమస్యలను పరిష్కరించాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. మట్కా, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. అనంతరం పెండింగ్ కేసుల గురించి సిఐ సుబ్రమణ్యంను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్రమణ్యం, ఎఎస్ఐలు సంపత్, శ్రీనివాస్‌గౌడ్, హెడ్‌కానిస్టేబుల్ సూర్యనారాయణ, కానిస్టేబుళ్లు రవీంద్రారెడ్డి, బాలరాజు, కృపాకర్‌రెడ్డి, హసీనా, తదితరులు పాల్గొన్నారు.

# నిబవధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు


## -మధుసూదన్ ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి

**పుట్టపర్తి టౌన్ జూన్ 26 ప్రభాతవార్త**

నియమ నిబంధనలు పాటీస్తే ప్రమాదాలు నవారించవచ్చునని జిల్లా ప్రజా రవాణా ఆర్టీసి అధికారి మధుసూధన్ పేర్కొన్నారు. బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో భాగంగా అనంతపురం రీజనలన కార్యాలయంలో ప్రమాదాలు నివారణ ఇంధన పొదుపు పై డ్రైవర్లకు శిక్షణ వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ఉమ్మడి జిల్లాల బస్సు డ్రైవర్‌లు పాల్గొన్నారన్నారు. ఈ సందర్బంగా ఆయనతోపాటు ఈ శిక్షణ తరగతులకు డ్రైవర్స్ ట్రైనర్స్ ఎస్ఎండి హనీఫ్ పాల్గొని డ్రైవర్లకుక అనేక సూచనలు ఇచ్చారు. పంచసూత్రాలు పాటీస్తు ఇంధన పొదుపు చేసి సంస్థకు ఆదాయం తీసుకురావాలన్నారు. డ్రైవర్లు ఏకాగ్రతతో ట్రాఫిక్ నిభందనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ మెకానిక్ ఇంజనీర్ రమేష్‌బాబు, ధర్మవరం డిఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి

## - నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి



నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి

**అగళి, జూన్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళికి చెందిన శివకోటచార్ తనయుడు రవి(42) అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. రవి ఆకస్మిక మరణాన్ని తెలుసుకున్న జడ్పిటిసి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రవి మరణంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

**- అనంతపురం డిఎస్పీ టివివి.ప్రతాప్**

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనంతపురంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని అనంతపురం డిఎస్పీ టివివి.ప్రతాప్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మ ఏరకు అనంతపురంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సుభాష్‌రోడ్, సప్తగిరి సర్కిల్, వై.జంక్షన్‌ల మీదుగా జడ్పి కార్యాలయం వరకు కొనసాగింది. మత్తు పదార్థాల జోలికెళ్లి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని డిఎస్పీ సూచించారు. డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకుని మంచి జీవితాన్ని నిర్మించుకోవాలని కోరారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర సిఐలు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి, సెల్ సిఐ యల్లయ్య, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ

**- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ షఫి**



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ షఫి

**శింగనమల, జూన్ 26 ప్రభాతవార్త**

విద్యార్థులు మొక్కలు పెంపకం ద్వారా పర్యవరణ పరిరక్షణ చే పట్టాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షఫి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆయన విద్యార్థులతో కలిసి మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి ఒక చెట్టు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యవరణ సమతుల్యతను కాపాడవచ్చు అన్నారు. పర్యవరణం కాపాడటం వల్ల మానవాళికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు చంద్రశేఖర్‌గౌర్తి, లైబ్రేరియన్ హనుమంతరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వ సభ్య సమావేశం

**- ఎంపిడిఓ బివి.రమణ**

**శింగనమల, జూన్ 26 ప్రభాతవార్త**



ఎంపిడిఓ బివి.రమణ

నేడు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు, మండల ప్రాదేశిక సభ్యులు, జడ్పిటిసి సభ్యులు,కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచులు, మండలంలోని వివిధ శాఖలకు చెందిన అందరు మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని అధికారులందూ వారివారి శాఖలకుచెందిన నివేదికలను తీసుకురావాలని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే అనారోగ్యాలకు దూరం కావచ్చు

**- అనంత డివిజనల్ పంచాయితీ అధికారి సుమన జయంతి,ఎంపిడిఓ వై.పుల్లయ్య.**



పరిసరాల పరిశు భ్రతను పరిశీలిస్తున్న అధికారులు.

**అనంతపురం రూరల్,జూన్26ప్రభాతవార్త:**

గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రతోనే ఆనారోగ్యలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించవచ్చాని అనంత డివిజనల్ పంచాయితీ అధికారి సుమన జయంతి,రూరల్ మండల ఎంపిడిఓ వై.పుల్లయ్య,కందుకూరు పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి పేర్కొన్నారు.బుధవారం రూరల్ మండలం కందుకూరు పంచాయితీలోని కృష్ణంరెడ్డిపల్లిలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్దని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండల గ్రామాలలో నివసించే ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు ఎటువంటి రోగాలు రావన్నారు.పంచాయితీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరు త్రి శుక్రవారం డ్రై డే పాటీస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు.ప్రజలందరు పరిశుభ్రమైన తాగునీరును తీసుకోవాలన్నారు. కావున ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యమును కాపాడుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు.సీజనల్ వ్యాధులు నిర్మూలన కోసం గ్రామ పంచాయితీలలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి ప్రతి రోజు గ్రామాల్లోని వీధుల్లో బ్లీసింగ్ పౌండర్‌తో పాటు పాగింగ్,శానిటేషన్ పనులు నిర్వహించాలని పంచాయితీ కార్మికులకు తెలియజేశారు. అనంతరం వారు ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి మధ్యాహ్న భోజన నాత్యతను పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వంటవారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్,అంగన్‌వాడీ టీచర్స్,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రికి శుభాకాంక్షలు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త**



మంత్రి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎన్ఎస్‌ప జేఏసీ నేతలు

విజయవాడ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నూతన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఎస్ఎస్ప జేఏసీ రాష్ట్ర నాయకులు ఎం.బాల కాశి, కె.విజయ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కెజిబివి ఉద్యోగులకు 2019 ఫిబ్రవరిలో ఇచ్చిన మినిమం టైం స్కేల్ జీవోను అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. హై కోర్టు ఇచ్చినటువంటి మినిమం టైం స్కేల్ జడ్జిమెంట్‌ను అమలు చేయాలన్నారు. కెజిబివి ఉద్యోగులలో కొంత మందిని పర్ఫార్మెన్స్ పేరుతో రెన్యూవల్ చేయలేదని, వారందరిని కూడా యధావిధిగా రెన్యూవల్ చెయ్యాలన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు రాజకీయ ఒత్తిడితో కొంత మంది ఉద్యోగులను వేదింపులు, తొలగింపులు చేశారన్నారు. వారందరినీ వెంటనే యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఇందుకు మంత్రి వెంటనే స్పందించి కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులతో అన్ని విషయాలు చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి కళాశాల చైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. అంతేకాకుండా మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను గురించి సుదీర్ఘంగా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ వై.మధుసూధనరెడ్డి మాట్లాడుతూ.. మత్తుకు ఒకసారి అలవాటు పడితే మత్తు ముంచేస్తుందని ముఖ్యంగా అమ్మాయిలు మత్తుకు బానిసలుగా కావద్దని హితవు పలికారు. ప్రస్తుతం తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం వల్లనే దీనికి ఎక్కువ మంది యువత అలవాటుపడేందుకు కారణంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం మాధక ద్రవ్యాల రవాణా రోజురోజుకు చెలరేగిపోతుందని, వారిని కట్టడి చేయడంలో పోలీసు యంత్రానికి సవాలుగా మారిందని అన్నారు. అంతేకాకుండా మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండడం అందరిని విస్మయానికి గురి చేస్తోందని తెలిపారు. సందర్భాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఎ.శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ అధికారులు జి.ఆనంద్‌బాబు, యస్.పురుషోత్తం అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో.. జిల్లా వ్యాప్తంగా యాంటీ డ్రగ్స్ డే పురస్కరించుకుని ర్యాలీలు

**- అవగాహన సదస్సులు**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేఖ దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మత్తు



మానవ హారం నిర్వహిస్తున్న దృశ్యం

పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచిస్తూ కళాశాలలు/పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడళ్లలో మానవహారాలు చేపట్టి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులతో సమావేశమై ప్రధానంగా యువత, విద్యార్థులు మేల్కొని ప్రజలు మత్తు పదార్థాలతో జీవితాలు బుగ్గి పాలు చేసుకోకుండా చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాల జోలికెళితే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారో పూసగుచ్చినట్లు వివరించారు.

# జూలై 1వ తేదిన ఆలయ హుండీ లెక్కింపు

**నల్లచెరువు, జూన్ 26, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ప్రసిద్దిగాంచిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు శాశ్విత హుండీ లెక్కింపు కార్యక్రమం 01.07.2024తేది సోమవారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ సి.రవీంద్రరాజు బుధవారం తెలియజేశారు. ఆలయ హుండీ లెక్కింపు కార వ్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ (తెల్ల పంచె, టవల్‌తో ) పాల్గొనదలసిందిగా ఆలయ ఈఓ సి.రవీంద్ర రాజు తెలిపారు.

# మాదక ద్రవ్యాల వల్ల భవిష్యత్తు అంధకారం

**- పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- శింగనమల ఎస్ఐ చంద్రశేఖర్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ చంద్రశేఖర్

**శింగనమల, జూన్ 26 ప్రభాతవార్త**

యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు నో చెప్పి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శింగనమల ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. చిన్న చిన్న పరిశ్రమల్లో పని చేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నా భిన్నం అయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమపిల్లలు ఉన్నతస్థాయిలో ఉంటారని, కలలు కన్న వారి కలలను బుగ్గిపాలు చేస్తున్నారని, డ్రగ్స్ వాడకం వల్ల మైండ్‌తోపాటు ఆలోచనజ్ఞానాన్ని కోల్పోతున్నారన్నారు. సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు ప్రాణాంతక వ్యాధుల భారిన పడుతూ సంఘం నుంచి దూరం అవుతున్నారన్నారు. నేడు సంఘంలో పలువురు డ్రగ్స్‌కు అలవాటు పడి డబ్బుల కోసం నేరాలకు పాల్పడుతూ.. మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆయన తె లియజేశారు. డ్రగ్స్ అలవాటుపడిన విద్యార్థులపై ఎలాంటి కేసులు పెట్టమని కేవలం కౌన్సిలింగ్ మాత్రమే ఇస్తామని, కేవలం వీటిని విక్రయించేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయించండి

**- డిఎల్‌పిఓ అంజినప్ప**



త్రాగునీటి వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ

**తనకల్లు, జూన్ 26, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని డిఎల్‌పిఓ అంజినప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ లోపల పాచికట్టి ఉంటాయనీ ఆ నీరు తొలగించి ట్యాంక్ లోపల వైట్ వాష్ చేయించి నీటిని శుభ్రంగా ఉంచాలన్నారు. అపరిశు భ్రంగా ఉన్న నీరు త్రాగడం వలన విరేచనాలు అయ్యే అవకాశాలు ఉన్నాయనీ అలాగే మలేరియా వ్యాధులు వంటివి ప్రభలుతాయన్నారు. త్రాగునీటి కుళాయిల దగ్గర బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేసి దోమల ఉత్పత్తి_ని నివారించాలనీ, గ్రామాలలో ఇంటి పరిసరాలను పరిశుభ్రత పాటించే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని పంఛాయతీ సెక్రటరీకి తెలిపారు. ప్రతి ఒక్క పంఛాయతీ సెక్రటరీలు వాళ్ళ పరిధిలో ఉన్న నీటి ట్యాంక్‌లను శుభ్రం చేయాలని కలుషితమైన నీటిని వదలకూడదని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పంఛాయతీ సర్పంచ్ సరస్వతమ్మ, రామకృష్ణ, సెక్రటరీ , పంఛాయతీ సిబ్బంది, వాటర్ మ్యాన్‌లు ఉన్నారు.

# యాడికిలో మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన

**యాడికి, జూన్ 26 ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలో సిఐ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి అనంతరం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచిస్తూ యాడికి ఎస్వి డిగ్రీ కళాశాల పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుండి ప్రధాన రహదారి గుండా చింతవనం ఆంజనేయస్వామి



మాదకద్రవ్యాల నిరోధకంపై మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

ఆలయం వైఎస్ఆర్ కూడలి, గాంధీకూడలి నుండి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం కూడలిలో విద్యార్థుల చేత మానహారం చేపట్టి మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై సిఐ అవగాహన కల్పించారు. అంతకుమునుపు కళాశాల, పాఠశాలల విద్యార్థులతో సమావేశమైన సిఐ నాగార్జునరెడ్డి ప్రధానంగా యువత, విద్యార్థులు మేల్కొని ప్రజలు మత్తు పదార్థాలతో జీతాలను బుగ్గి పాలు చేసుకోకుండా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. గంజాయి, మాదకద్రవ్యాలు తదితర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాల జోలికి వెళితే చట్టపరంగా ఎలాంటి కఠిన చర్యలు చేపడతారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హరినాథ్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, యాడికి మండల ఆటో డ్రైవర్లు, పాల్గొన్నారు.

# మత్తు ఊబిలో...భవిత గాలిలో..!

**- వ్యసనాలకు వ్యతిరేకంగా పోలీసుల ప్రచారం**

**- ర్యాలీలు, ప్రతిజ్ఞలు, మానవహారాలతో అవగాహన**



మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా యాడికిలో మానవహారం నిర్వహిస్తున్న యువత

**తాడిపత్రి, జూన్ 26, ప్రభాతవార్త:**

మత్తు ఊబిలో చిక్కుకుంటే యువత భవిత గాలిలోనే అని అవగాహన కల్పిస్తూ తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అంతర్జాతీయ మత్తు పదర్థాల వ్యతిరేక దినోత్సవం



యాడికి పోలీసులు, ఎస్వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

సందర్భంగా యువతలో చైతన్యం నింపడానికి పోలీసు శాఖ విస్తృత చర్యలు చేపట్టింది. వ్యసనాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందంటూ యాడికి ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులతో యాడికి సీఐ నాగార్జునరెడ్డి ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం ఏర్పాటు చేశారు. పెద్దపప్పూరు పోలీసులు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాల వ్యసనం దారి మళ్లిస్తోందని, ఉన్నత లక్ష్యాలను గురి తప్పేలా చేస్తోందని, మతు్త పదార్థాలకు విద్యార్థి దశ నుంచే యువత బానిసలుగా మారుతుండటం కలవరపెట్టే అంశమని పేర్కొన్నారు. ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హరినాథరెడ్డి మాట్లాడుతూ మత్తుకు బానిసలవుతున్న యువత ఒత్తిడికి, అనారోగ్యానికి గురవడం, చదువులో వెనుకబడటం, నేరాలకు పాల్పడటం వంటివి వెలుగు చూస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సందర్భంలో యువతకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దంటూ పోలీసులు చొరవ చూపడం హర్షణీయమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించి ఎప్పడికప్పుడు వారిని అప్రమత్తం చేయాలని ఆయన అన్నారు. పెద్దపప్పూరు ఎస్సై గౌస్ బాషా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మత్తు ఊబిలోకి దిగజారమని, భవిష్యత్తును పాడు చేసుకోమని, ప్రతిజ్ఞ చేయించారు. మత్తు రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా ప్రభుత్వం పలు నిర్మూలన చర్యలు చేపడుతోందని ఆయన అన్నారు. యువత ప్లకార్డులు చేతబూని, మత్తు వ్యతిరేక నినాదాలు చేస్తూ మానవ హారం, ర్యాలీలు నిర్వహించి చైతన్యం ప్రదర్శించారు.

# డీలర్లతో ప్రత్యేక సమావేశం



డీలర్లతో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ తహశీల్దార్ బాలమ్మ

**యాడికి, జూన్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఇన్‌చార్జ్ తహశీల్దార్ బాలమ్మ డీలర్లు, ఎండియు ఆపరేటర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జూలై 1వతేదీ నుండి పాత పద్ధతిలోనే వాహనాల ద్వారా వినియోగదారులకు బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కోటాలో బియ్యంతో పాటు జొన్నలు పంపిణీ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఎస్‌డిటి సూర్యనారాయణ, డీలర్లు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా డి.హనుమంతరెడ్డి శ్రీనివాసరెడ్డి, 5-48 అమ్మవారిపల్లి మునిమడుగు పెపుకొండ అనంతపురం, 515411 నందు నివసిస్తున్న డి.హనుమంతరెడ్డి తన ఆస్థిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తనఖా పెడుతున్నారు. ఇ షెడ్యూల్స్ స్థిరాస్తి పైన ఎవరికైనా ఎటువంటి క్రైములు ఆక్షేపణలు ఉన్నయెడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY holder name : D.HANUMANTAREDDY. SY.NO.480-2,4802.6.30 Cents this property situate in Thadipatri mandal with the following particular DOC.NO.2767/2018.

EAST: బయపరెడ్డి జమీనా. SOUTH: MLN శాస్త్రి అమ్మిన జమీను. WEST:- ఇదే సర్వే నంబరు గల మా సొంత భూమి NORTH: రోడ్డు.

RAMESH NATHA REDDY (Advocate) Tadipatri

# గ్రామాలలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తనకల్లు, జూన్ 26, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాలలో గత 15 రోజులుగా విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతోందని రైతులు, గ్రామ ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలు కురిసినప్పటికీ ఎండ వేడిమి ఎక్కువగా ఉంటోంది, బోర్లక్రింద పంటల సాగుకు రైతులుః సమయత్తం అవుతున్నారు. ఈ విధంగా ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ వచ్చి పోతుండటంతో రైతులతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. టి.సదుము, బాలసముద్రం, నందిగానిపల్లి వంటి గ్రామాలలో రాత్రి సమయంలో కూడా విద్యుత్ పోతోందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా సరైన స్పందన లేదని వారు వాపోతున్నారు. ఉన్నతాధికారులు త్వరితగతిన స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# జీ తెలుగు అందిస్తున్న వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఊరు పేరు భైరవకోన

**అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త బ్యూరో**

జీ తెలుగు ఈ ఆదివారం మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్‌తో మీ ముందుకు రాబోతోంది. ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరుపేరు భైరవకోన జూన్ 30 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగు ప్రదర్శనం కానుంది. ఊరుపేరు భైరవ కోన సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది. ప్రధాన నటీ నటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో పాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు ఊరు పేరు భైరవకోన సిద్ధమైంది. విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్‌కిషన్ వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి.రవికుమార్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

# విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

## - అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



అధికారులతో చరవాణిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జూన్ 26 ప్రభాతవార్త**
నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చరవాణి ద్వారా ఆదేశించారు. గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని తెలియడంతో వెంటనే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజినేయులు, మైనార్టీ గురుకుల సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డికి చరవాణి ద్వారా మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.

# పేద పిల్లలకు విద్యా పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 26 ప్రభాతవార్త**
సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందిన కుటుంబాల్లోని పేద పిల్లలకు విద్యా పథకాల అమలులో విద్య, సాంఘిక సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలల అడ్మిషన్లు, అదనపు తరగతి గదులు, రైట్ టు ఎడ్యుకేషన్, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల కన్నా వివిధ సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలు, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో చదువుకునేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు ముఖ్యంగా అనాథలు, నిరుపేదలు ఇతర అట్టడుగు వర్గాలకు చెందిన పిల్లలను ఈ విద్యాలయాలు ఎంతగానో ఆదుకుంటాయన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రాధాన్యత ఇస్తూనే మిగిలిన సీట్ల విషయంలో నిజంగా అవసరమైన వారికి కేటాయించాలన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి నేతృత్వంలో డిఇఒ, సాంఘిక సంక్షేమశాఖ జెడి, ఇతర సంక్షేమశాఖ అధికారులందరితో ఒక సమన్వయ కమిటీని జిల్లా కలెక్టర్ రూపొందించారు. ముఖ్యంగా వివిధ విద్యాలయాల్లో సీట్లు కోరుతూ అర్జీదారులు జిల్లా కేంద్రం వరకు రావాల్సిన అవసరం లేదని మండల కేంద్రాల్లోనే అర్జీలను తీసుకుని సమన్వయ కమిటీకి పంపాలని వాటిపై అర్జీలు వచ్చిన 24 గంటల్లో సమన్వయ కమిటీ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మెరిట్ లిస్టు, ప్రొసీజర్ ప్రకారం సీట్లు కేటాయింపు చేయాలన్నారు. ఆయా విద్యాలయాల్లో సీట్లు వచ్చిన వారికి 24 గంటల్లోపు ఫోన్ చేయాలని, విద్యాలయాల్లో చేరతారా లేదా అని అడిగి తెలుసుకోవాలన్నారు. అన్ని విద్యాసంస్థలతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో మనబడి, నాడు - నేడు కింద అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని, సమస్య ఎక్కడ వుంది అనేది తెలుసుకుని వివరాలను అందించాలన్నారు. విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను త్వరగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఇఒ వరలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, డివిఇఒ వెంకటరమణనాయక్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ డిసిఒ మురళీకృష్ణ, బిసి రెసిడెన్షియల్ స్కూల్ కన్వీనర్ సంగీత, ఎస్ఎస్ఏ ఇఇ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, జూన్ 26 ప్రభాతవార్త**
పట్టణంలో అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్‌కౌన్సిల్‌హాల్‌లో చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి కౌన్సిలర్లు పవన్‌కుమార్‌గౌడ్, కృపాకర్, వైసిపి కౌన్సిలర్లు ఉడదాల ప్రభాకర్, సంధ్యారాణి, తదితరులు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు లేక పలు వార్డుల్లో పారిశుద్ధ్యం లోపించిందని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే పట్టణం పారిశుద్ధ్యంపై ఏమాత్రం నిర్లక్ష్యం తగదన్నారు. వచ్చే కౌన్సిల్ సమావేశానికి పారిశుద్ధ్యం మెరుగుపడాలని సరిపడా కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిన నియమించాలని సూచించారు. అలాగే పట్టణంలోని రోడ్ల పక్కన తోపుడుబండ్లపై చిరువ్యాపారాలు చేసుకునే వారి నుండి సుంకాలు వసూలు చేయరాదని కమీషనర్ వెంకటరమణయ్యను ఆదేశించారు. ప్రధానంగా దోనిముక్కల ప్రాంతంలో ఆక్రమించిన స్థలాలను రెవెన్యూ అధికారులతో విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలన్నారు. వాటిలో నివాస స్థలం లేని వారికి సెంటున్నర చొప్పున పంపిణీ చేయాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు వైసిపి నుండి టిడిపిలో చేరిన పలువురు కౌన్సిలర్లు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

# ధర్మవరంలో జరిగిన ప్రతి కబ్జా లెక్క చెప్పాల్సి ఉంటుంది

## - టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్



సిద్దయ్యగుట్ట ప్రజలతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, జూన్ 26 ప్రభాతవార్త**
మేం అభివృద్ధి చేస్తామన్న భయంతో వైసీపీ నాయకులు వారి ప్రతి విషయం చిమ్ముతున్నారని ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఐదేళ్ల వైసీపీ కార్యకర్తలు,నాయకులు స్వైర విహారం చేశారు. ఇక వారి ఆటలు సాగవు, అంటూ వైసీపీ నేతలకు ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హెచ్చరిక చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ధర్మవరం పట్టణంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకులు, అన్న క్యాంటీన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే అన్న క్యాంటీన్లు తెరుస్తాం అని కార్యకర్తలకు, ధర్మవరం ప్రజలకు తెలిపారు. అంతేకాకుండా మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి నియోజకవర్గ ప్రజల సమస్యలకు పరిష్కారంచూపిస్తాం అని తెలిపారు. ధర్మవరంలో ఐదేళ్లపాటు విచ్చల విడిగా కబ్జాలు, అక్రమాలు చేశారని, వీటన్నింటికీ ఇప్పుడు లెక్క చెప్పాల్సి ఉంటుందని టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. ధర్మవరం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల స్థితిగతులను ఆయన స్వయంగా పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్‌తో కలసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. 28వ వార్డులో వాటర్ ట్యాంక్, సిద్దయ్యగుట్టలోని సాయిబాబా వాటర్ ట్యాంక్, ఎల్‌పి సర్కిల్‌లోని అన్న క్యాంటీన్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అమృత్ స్కీమ్ కింద మంజూరైన పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడంపై శ్రీరామ్ ఆరా తీశారు. వెంటనే పనులు మొదలు పెట్టేలా చూడాలని అధికారులను కోరారు. అలాగే ఐదేళ్లుగా మూతపడ్డ అన్న క్యాంటీన్ల పరిస్థితిని స్వయంగా చూశారు. వెంటనే మరమ్మత్తులు చేయాలని సూచించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. పట్టణంలో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయి. అభివృద్ధి పనులు ఎక్కడ ఆగిపోయాయి ఇలాంటి అంశాలు తెసుకునేందుకు వచ్చానన్నారు. అలాగే పేద ప్రజలకు తక్కువ ధరకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీపై కక్షతో ప్రజలకు పెట్టే భోజనాన్ని దూరం చేశారన్నారు. త్వరలోనే అన్న క ్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. అలాగే వార్డుల వారిగా సమస్యలు ఏమున్నాయి. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్న దానిపై ఒక సమీక్ష చేసుకుని మంత్రి సత్యకుమార్ సహకారంతో వాటన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. మరోవైపు తాము ఎక్కడ అభివృద్ధి చేస్తామోనన్న భయంతో వైసీపీ నాయకులు వారి పత్రిక ద్వారా విషం చిమ్మిస్తున్నారన్నారు. ఐదేళ్లపాటు మున్సిపల్ స్థలాలు కబ్జా చేసి, ఎక్కడికక్కడ ఆక్రమణలు చేసిన వారిని ఊరికే వదిలేదిలేదన్నారు. వాటన్నింటిపై చర్యలు ఉంటాయన్నారు. ఇన్ని రోజులు స్వైర విహారం చేసి, ఇప్పుడు కూడా అలాగే ఉంటామంటే, ఊరుకునేది లేదన్నారు. ఆ రోజు ధర్మవరంలో ప్రశాంతత కోసం పరిటాల రవి కృషి చేశారని, ఇప్పుడు కూడా తాము ప్రశాంతత కోసం పని చేస్తామన్నారు. వైసీపీ నాయకులు వారి హద్దుల్లో ఉంటే బాగుంటుందని, అలా కాదంటే మా నుంచి ప్రతి సమాధానం కూడా ఉంటుందని హెచ్చరించారు.

# రాజోచ్చాడు మడకశిరకు మహర్దశ వస్తోంది....!

## అభివృద్ధిలో అలుపెరుగని అవిశ్రాంత పోరాటయోధుడు ఎంఎస్.రాజు




**మడకశిర జూన్ 26 ప్రభాతవార్త;**
ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాటల మనిషి కాదు చెప్పింది చేసే మనిషి అని మడకశిర ప్రజలు అంటున్నారు. ఎన్నికలలో గెలిచిన వెంటనే అభివృద్ధి వైపు అడుగులు వేయడం ప్రారంభించాడు. గెలిచిన మూడవ రోజున నేషనల్ హైవే అధికారితో మాట్లాడి పట్టణంలోని వజ్రపాళ్యం నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా మధుగిరి రోడ్డు వెటర్నరీ కాలేజ్ వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు, ఎన్నికల ప్రచార సమయంలో మాట ఇచ్చినందుకు గౌడనహళ్ళి గ్రామస్తులకు బోరు వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించారు. గెలిచిన మరుసటి రోజు ప్రమాణ స్వీకారం కాకమునుపే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పట్టణమంతా తిరిగి పట్టణ సమస్యలు ప్రజలు సమస్యలు తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రధాన సమస్యలుగా ఉన్న రోడ్డుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇక అసెంబ్లీ సమావేశాల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ, బిసి సంక్షేమ శాఖ నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ మంత్రులను కలసి మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న ఆశయంతో అలుపెరుగకుండా అవిశ్రాంతంగా మంత్రుల వద్దకు తిరుగుతూ మడకశిర ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలని కోరారు. ప్రమాణ స్వీకారం అనంతరం మడకశిరకు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు వచ్చేటప్పటికి ఈనెల 20వ తేది అంబేద్కర్ సర్కిల్‌లోని పెద్ద గుంతను పూడ్చి రోడ్డుకు మరమ్మత్తు చేశారు. అదే రోజున పాల డైరీ నిర వ్యాహకులు బయటినుండి వచ్చేపాలను తీసుకోకుండా నియోజకవర్గం లోని రైతుల వద్దనుండే పాలను తీసుకొంటామన్నారు. ప్రధాన సమస్యగా ఉన్న పట్టణంలోని సంత మార్కెట్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు ఎట్టకేలకు మంగళవారం మార్చివేశారు. గత ప్రభుత్వం 2019 నుండి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఎటువంటి అభివృద్ధి చేయ లేదు, కానీ ఎంఎస్.రాజు గెలిచిన కొద్ది రోజులకే మడక శిర పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టి అభివృద్ధి పనులను చేయడం మొదలుపెట్టాడు. ఇక నియోజకవర్గ ప్రజలు మనసున్న మారాజోచ్చాడు మడకశిర అభివృద్ధి మనం చూడాలి అంటున్నారు. మున్ముందు అభివృద్ధికి కేరాఫ్ ఎంఎస్.రాజు అవుతాడని ప్రజలు విశ్వసిస్తున్నారు.



ఎమ్మెల్యే ఆదేశాలతో ట్రాన్స్‌ఫార్మర్ తొలగించిన దృశ్యం

# పుట్టపర్తి నియోజకవర్గ అధికారులతో మాజి మంత్రి డాక్టర్ పల్లె

**శ్రీసత్యసాయి జిల్లా జూన్ 23 ప్రభాతవార్త ప్రతినిధి.**
ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రజల కోసం కష్టపడి పని చేయాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అధికారులకు సూచించారు. పుట్టపర్తి లోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ అధికారులతో వివిధ శాఖల వారిగా సంక్షేమం అభివృద్ధి పై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాజి మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లులాంటివన్నారు. ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు నిజాయితీగా పనిచేసినప్పుడే తగినగుర్తింపు ఉంటుందనిపేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేకదృష్టి సాదించాలని ఆయనఆశయాల ఘనంగా మనమంతా బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా సమస్యలను అక్కడిక్కడే పరిష్కరం చూపాలని అనవసరంగా కార్యలయం చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమం ఫలాలు అర్హులైనపేదలకు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశంఅన్నారు. ప్రతిగ్రామం అభివృద్దిదిశగా అడుగులుపడాలని సిఎంఆక్షాంక్ష సక్రమంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డ్వామా పిడిప్రసాద్, ఎపిడిలుశ్రీనివాస్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, వెలుగు డిపిఎం రామ్మెహన్‌ఏరియాకోఆర్డినేటర్‌లు సిసిలు, ఏపిఓలు, సూర్యనారాయణ, మధు మున్సిపల్ ఉద్యోగులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మాజి మంత్రి పల్లె

# కోటంక సుబ్రహ్మణ్ణేశ్వర దేవాలయంలో జరిగిన చోరీ 5 రోజుల్లో ఛేదించిన పోలీసులు

## - మీడియాకు వివరాలను వెల్లడించిన డిఎస్పీ






వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి , నింధితుల వద్ద ను ంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాలను చూపుతున్న పోలీసులు

**అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి**
ఈ నెల 20తేది రాత్రి, గార్లదిన్నె మండలం కోటంక రగామ సమీపంలో వెలసిన శ్రీ గుంటి సుబ్రహ్మణ్ణేశ్వర స్వామి దేవాలయం తాళాలు పగలగొట్టి స్వామి వారికి చెందిన సుమారు 16 కేజీల వెండి ఆభరణములు, 8 తులాల బంగారు ఆభరణములు, రెండు హుండీలు పగలగొట్టి రూ.15000 నగదును గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. అలాగే సిసి కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను కూడా ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన మొత్తము సొత్తు విలువ రూ.16,55,000 ఉంటుంది. ఈ చోరీ ఘటనపై గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేసి సి.పవన్‌కుమార్ (29)తురకలాపట్నం, రొద్దం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆవులరాము అలియాజ్ యెరికల రాము(50) ఎంఎంఎస్ మీదికి తండా సికె దిన్నె మండలం, కడప జిల్లా, వెంకటరమణ(47) కొత్త మదరమ్ గ్రామం, ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా, ఇ.శ్రీనివాసులు (35) బాలకృష్ణ నగర్, కడప టౌన్‌లను అరెస్టు చేశారు. వీరిలో ముఖ్యనింధితుడైన సి.పవన్‌కుమార్ కర్నాటకలోని కోలాల, కొరటిగెరే, పట్టణాయక్ హళ్లి, కడప జిల్లా లింగాల, సిద్దవటం పోలీస్ స్టేషన్‌లో దేవాలయాలు దొంగతనాల కేసులలో నింధితుడిగా ఉన్నాడు. ఆవుల రాముపై ప్రకాశం జిల్లా మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌లో గంజాయి కేసు ఉంది. వీరి వద్ద నుంచి సుబ్రహ్మణ్ణేశ్వరస్వామి మూల విరాట్‌కు ధరింపజేసే రూ.13 లక్షల విలువ చేసే 16,261 కెజిల వెండి ఆభరణాలు, నాలుగు బంగారు తాళిబొట్లు, రెండు ద్విచక్ర వాహనాలు, నగదు 2500, నేరానికి ఉపయోగించిన ఐరన్ రాడ్, కట్టర్, కట్టింగ్ ప్లేయర్, క్యాటర్ బాల్, సిసి కేమరాల హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని వెంటనే ఛేదించాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించడంతో రూరల్ డిఎస్పీ డివి.శివారెడ్డి పర్యవేక్షణలో శింగనమల సిఐ శ్రీధర్, సిసిఎస్ సిఐ ఇస్మాయిల్, గార్లదిన్నె ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు దిగాయి. ప్రత్యేక బృందాలు అహర్నిశలు శ్రమించి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దొంగతనం చేసిన నింధితులను బుధవారం ఉదయం అరెస్టు చేశారు. దీంతో చోరీ జరిగిన ఐదు రోజుల్లో కేసు ఛేదించి చాకచక్యంగా నింధితులను అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని సిఐ వి.శ్రీధర్, ఇస్మాయిల్, ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో హెచ్‌సి ఫిరోజ్‌సాహెబ్, ఎం.దివాకర్, హెచ్‌సి ప్రసాద్, పిసి దేవ్లానాయక్, హెచ్‌సి చంద్రశేఖర్, శ్రీధర్ పాణి, మల్లికార్జున, శ్రీనివాసులు, పిసి రంజిత్‌కుమార్, బాలకృష్ణలను జిల్లా ఎస్పీ గౌతమిశాలి అభినందించారు.

# కారుణ్య నియామకాల ద్వారా జిల్లాలో 79 మందికి ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి... క్యాన్సిలేషన్, టోటల్ టైర్‌లైఫ్, (స్ప్రింగ్ కన్జంషన్) టార్గెట్లను పూర్తీ చేసినందుకు సంస్థ ఎండీ ద్వారా ప్రశంసా పత్రం, క్యాష్ అవార్డు వచ్చిందన్నారు. సర్వీసుల పెయిల్యూర్‌ల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని 7 డిపోలో 461 షెడ్యూళ్లలో 491 బస్సులు నడుస్తున్నాయని ఇందులో ఏసీ స్లీపర్ 2, ఏసీ సీటర్ 4, సూపర్ లగ్జరీ 74, అల్ట్రా డీలక్స్ 27, ఎక్స్‌ప్రెస్ 112, పల్లె వెలుగు 257, అల్ట్రా పల్లెవెలుగు 14 బస్సులు ఉన్నాయని ఆర్‌ఎం తెలిపారు.

ఉరవకొండ డిపోలో 25 లక్షల రూపాయలు, గుంతకల్లు డిపోలో 29 లక్షల రూపాయలతో గ్యారేజీ యార్డ్‌లో సిమెంట్ కాంక్రీక్ పనులు మంజూరు అయ్యాయని త్వరలోనే ప్రారంభమవుతాయని ఆర్‌ఎం సుమంత్ ఆర్ ఆదోని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ బాలాజీదయాల్ సిబ్బంది ఉన్నారు.

# మా ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

## - ఎమ్మెల్యే పరిటాల సునీతకు కెజిబివి కాంట్రాక్టర్ ఉద్యోగుల విజ్ఞప్తి - పరిటాల సునీతను కలిసేందుకు పెద్ద ఎత్తున జనం - వెంకటాపురంలో సందడిగా మారిన వాతావరణం





రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో మాట్లాడుతున్న దృశ్యం, పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**రామగిరి, జూన్ 26 ప్రభాతవార్త**
గతకొన్నేళ్లుగా కాంట్రాక్టు ప్రతిపాదికన, తక్కువ వేతనాలతో పని చేస్తున్న తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలో సునీతను కలిసేందుకు ఉద్యోగులు, సిబ్బంది, అనధికారులు, సామాన్యప్రజలు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆమెకు పుష్పగుచ్చాలు, శాలువాలు వేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు కూడా సునీతను కలిసి తమ సమస్యల్ని విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా 352కెజిబివి పాఠశాలల్లో పనిచేయుచున్న 4594 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రాలలో 2005వ సంవత్సరం నుంచి బాలికల విద్య కోసం ఏర్పాటు చేసిన మొత్తం 352 పాఠశాలల్లో 4594 మంది కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్నారన్నారు. గతంలో త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ, రోస్టర్ ప్రాతిపదికన కాంట్రాక్టు పద్ధతిలో మా నియామకాలు చేపట్టారన్నారు. ఆ తర్వాత పలు జిఓలు ద్వారా మినిమం టైం స్కేల్ అమలు పరిచారన్నారు. ఈ జీవోల ప్రకారం తమకు కూడా చేర్చినప్పటికీ మినిమం టైం స్కేల్ ఇప్పటి వరకు అమలు క ఆలేదన్నారు. అందుకే తమకు ఎంటిఎం ఇవ్వడంతోపాటు ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించాలన్నారు. దీనిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. మీ సమస్యను సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.